# ఎంత ఘాటు ప్రేమయో!

— శరత్ కుమార్

శారదకీమధ్యరోజు గడవడం కష్టంగా వుంది.

సునీల్ రాసే ప్రేమ వుత్తరాలకోసం ఆమె తహతహలాడిపోతూ ఆ వుత్తరం కోసం ఏరోజుకారోజు చకోర పక్షిలా ఎదురుచూస్తూ వుంటుంది.

ప్రతిరోజూ తన రాకకోసం ఎదురుచూస్తూ తనిచ్చే వుత్తరాన్ని అందుకొనే శారదనిచూస్తే పోస్ట్‌మాన్‌కి బోలెడంతఆనందంగా వుంటుంది.

ఆరోజు ఆదివారం. అంటే వుత్తరంరాదు. సునీల్ రాసేవుంటాడు. అయినా అది తనకి అందదు. పోస్టల్‌డిపార్ట్‌మెంటుకి ఆదివారం సెలవు ఇవ్వడం దారుణంగా భావించింది శారద.

ఇరవైనాలుగ్గంటలు ఎలా గడపాలో తెలీని శారద ఏం చేయడానికీ తోచక తమ్ముడ్ని కొట్టింది. వాడు దెబ్బలుతిని ఏడుస్తూంటే ఓ గంట గడిచింది. ముగ్గుడబ్బాలో ముగ్గుని అవతల పారబోసి తల్లితో చివాట్లు తింది. పక్కింటి కనకంతో చింతపిక్కలాట ఆడాలని వెళితే కనకం వాళ్ళ బావ ఇంట్లో కూచుని బావతో సరసాలాడించుకుంటోంది. కనకానికింకా పెళ్ళికాలేదు.

తనకీ ఓ బావ వుంటే ఇలా సరసాలు ఆడేవాడుకదా అని మనసులో అనిపించి లేని బావని గంటన్నర తిట్టింది శారద.

శారదకి కాలక్షేపం అవకపోతే అస్సలు తోచదు.

శారదకి ప్రేమించి పెళ్ళిచేసుకోవాలని పెద్ద కోరిక.

అందుకే స్కూల్ ఫైనల్ చదివేరోజుల్లో సునీల్‌ని ప్రేమించింది.

సునీల్ అందంగా వుంటాడు. సునీల్ కూడా శారదని ప్రేమించాడు.

సునీల్ శారదా కలిసి బళ్ళో ప్రేమించుకున్నాక రాములోరి గుడి మండపందగ్గర ఎక్కువగా కలుసుకొనేవాళ్ళు. చెరువుగట్టుకి షికారు వెళ్ళేవాళ్ళు. కిందిచేలలో అడపాదడపా నూనూగుమీసాలతో ముద్దుపెట్టుకొనేవాడు.

"ప్రస్తుతానికి భోజనం ఎలాగూ పెట్టలేవు. టిఫినన్నా పెట్టు" అని.

ఆ మాటల్లోని చిలిపితనం ముందు అర్థం కాలేదు కానీ. తర్వాత అర్థంఅయింది శారదకి.

ప్రేమకథ జోరుగా హుషారుగా టిఫిన్లుతినే సమయంలో సునీల్‌కి పట్నంలో వుద్యోగం వచ్చి వెళ్ళిపోయాడు.

షరతుప్రకారం ప్రతిరోజూ ఇద్దరూ

ప్రేమకథ జోరుగా హుషారుగా సాగుతున్న సమయంలో సునీల్‌కి పట్నంలో వుద్యోగం వచ్చి వెళ్ళిపోయాడు షరతుప్రకారం ప్రతిరోజూ ఇద్దరూ ఓ వుత్తరం రాసుకోవాలి ఈ షరతుకు లంకిణీలా ఆదివారం అడ్డుపడుతోంది. ఆ రోజు అతికష్టంగా, నిక్కి, నీలిగి, మూలిగితెల్లారింది

ఓ వుత్తరం రాసుకోవాలి. ఈ షరతుకు ఆదివారం లంకిణీలా అడ్డుపడుతోంది

ఆరోజు అతికష్టంగా, నిక్కి, నీలిగి మూలిగి తెల్లారింది.

ఉదయంనించే ఎదురుచూడ్డం మొదలైంది.

పదకొండు గంటలకి పోస్ట్‌మాన్ ఆగకుండా వెళ్ళిపోయాడు.

శారదకి ఏడుపొచ్చింది.

పోస్ట్‌మాన్ కావాలని అలా చేశాడనిపించింది. అదే విషయాన్ని సునీల్‌కి ఉత్తరం రాసి డబ్బాలో వేసింది.

ఆర్నెల్ల వియోగంలో ఎన్ని లాలింపులు, మరెన్ని ముద్దులు తనకి కాకుండాపోయినయో తల్చుకుని కుళ్ళి కుళ్ళి ఏడిచింది.

సునీల్‌వచ్చి ఒక్కసారి దగ్గరగా తీసుకుని తన పెదవుల్ని చుంబిస్తేతప్ప ప్రాణం నిలిచేలా లేదు.

మర్నాడు కూడా ఉత్తరం రాలేదు. సునీల్ తననిగానీ మరచిపోయాడా అన్న అనుమానం కలిగింది శారదకి.

ఆ మర్నాడు కూడా వుత్తరం రాలేదు. సునీల్ పట్నంలో ఏ షోకిల్లా రాణీ వలలోగానీ పడ్డాడా అన్న సందేహంతో దిండులో మొహాన్ని దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది శారద.

గుండెల నిండా ప్రేమ.... అది వరదలా పొంగుతోంది.

ప్రేమ ప్రేమ ప్రేమ.... తన గుండెల నిండా నిండిన ప్రేమని చూరగొనడానికి సునీల్ రాడా?

ఆ ప్రేమ గతి ఏమిటి?

శారద దిగులుగా విశ్వసించింది.

* * *

"నాతోపాటుగా నిన్నుకూడా కాంపుకి తీసుకెళుతున్నాను" అన్నాడు ఆఫీసరు.

సునీల్ భయంగా అన్నాడు.


"సారీ సర్. నేను కాంపుకు రాలేను"

"ఏం?" కోపంగా చూశాడు ఆఫీసరు.

అప్పుడు సునీల్ వెర్రివాజమ్మలా మొహం పెట్టాడు. అతని గొంతు తడారిపోయింది. ఏడుపు రావడంలేదుగానీ ఏడ్చినంత పనిచేస్తూ "ఆ బాధ నేను పడలేను సార్" అన్నాడు. ఆ బాధ లేమిటని ఆఫీసరు అడగలేదు.

"బ్రహ్మచారివి నీకేం బాధలు. నిన్ను తీసుకెళితే కాలక్షేపం అవుతుందని నిన్ను సెలక్టు చేసుకొన్నాను" అన్నాడు ఆఫీసరు.

"అన్యాయం, అక్రమం. నేను కాంపులో వుంటే నా శారద రాసే వుత్తరాలు ఏం కాను?



ఆ వుత్తరాలు చదవకుండా నేను బతకలేను" అని అరవాలనిపించింది. కానీ అరవలేదు. అందుక్కారణం సునీల్ బాబుది టెంపరరీ ఉద్యోగం కాదని మొరాయిస్తే ఆఫీసరు ఏం చేస్తాడోనన్న భయంతో. "ఓ. కే. సార్ ఓ. కే ఓ. కే." అంటూ బయటికొచ్చేశాడు.

సునీల్ ఏడుపు మొహం చూసి తోటి గుమాస్తాలు రాజేశ్వరాచారి, చెవిటి సత్తిగాడు ఇకిలించి "ఏమైంది తమ్ముడూ" అన్నారు.

"మాలకలపల్లి పాల్వంచకి ఎంతదూరం ;" అడిగాడు సునీల్.

"కాకులుదూరని కారడవి. పాపం నిన్ను చూస్తే జాలేస్తుందిరా. నీకొచ్చేఉత్తరాలు అక్కడికి రావాలంటే ఒక్కో వుత్తరానికీ పదిహేను రోజులు పడుతుంది" అన్నాడు రాజేశ్వరాచారి

ఆ మాటలకి బాంబు పడినట్టుగా వులిక్కపడ్డాడు సునీల్. శారదకి తన కాంపు వివరాలన్నీ వుత్తరంలో రాసి కంగారులో అడ్రసు రాయకుండా ఎర్రడబ్బాలో పడేశాడు సునీల్

కాంపుకెళ్ళిన సునీల్‌కి ఆశ నిరాశఅయింది నెలను కొన్న కాంపు మూడునెల్లు పట్టింది మూడు నెలలంటే తొంభై వుత్తరాలు శారద నించి తనకి లేవన్నమాట కనీసం తనుశారదకి వుత్తరం రాసే టైంకూడా ఇవ్వడం లేదు ఆఫీసరు. పగలంతా ఆడిటింగు రాత్రి పూట సినిమా, లేకపోతే మందుకొట్టడంకోసం తన కంపెనీ కావాలంటాడు ఆఫీసరు. సునీల్ నిద్రపోతేగానీ ఆఫీసరు నిద్రపోడు.

ఒకటి రెండుసార్లు శారదకి వుత్తరం రాయడానికి ప్రయత్నం చేస్తే కేకలేశాడు.

"మనం కాంపుకొచ్చింది చాలా అర్జంటు విషయాలపైన నువ్వు ప్రేమలేఖలు రాసుకో

# స్నేహలత

* కె. రాధ

బి.ఏ. 26 సం. సినిమాలు చూడటం. పుస్తక పఠనం విమర్శించటం, రేడియో వినటం. కలం స్నేహం అంటే చాలా యిష్టం. ఇంటి నెం-11-125. అవ్వారివారివీధి. పేరాల, చీరాల-523155 ప్రకాశంజిల్లా.

* ఎల్. వెంకటావు

10వ తరగతి, 17 సం. కలం స్నేహం, ఫొటోగ్రఫీ. పుస్తక పఠనం. రేడియో వినటం సరదాలు. వీరవల్లి పోస్టు 521110 గన్నవరం తాలూకా.

* బి ఏ గుప

బి.య్యే, 23 సం, నవలా పఠనం, సినిమాలు చూడటం, స్టాంపుల నాణెముల సేకరణ, కలం స్నేహం హాబీలు. లైన్‌మెన్. మేడపల్లి 503202, నిజామాబాద్ జిల్లా.

* యస్. కరీముల్లాభాషా

వయసు 19 సం, సినిమాలు చూడటం, నవలా పఠనం. ఫొటోగ్రఫీ. కలం స్నేహం యిష్టాలు. 17/102, మండీబజార్, కడప-516001.

* ఎమ్. సరిత

బి కాం (ద్వితీయ) 18 సం, విమర్శచేయటం. కలంస్నేహం, కవితలు వ్రాయటం, క్రికెట్ కామెంటరీ వినటం, చిత్రలేఖనం అభిరుచులు. డాటరాఫ్ ఎమ్. సత్యనారాయణ, ఇ. నెం 16-25-19, పోస్టాఫీసు బజారు, పాతగుంటూరు, గుంటూరు-10.

పి అనంతరెడ్డి

ఇంజనీరింగ్ (ప్రథమ) వయసు 19. క్రికెట్ ఆడటం, రేడియోకామెంటరీ వినటం, పత్రికలు నవలలు చదవటం, సినిమాలు చూడటంయిష్టాలు. రూం నెం-8, కిట్స్‌హాస్టలు, హంటర్ రోడ్. హన్మకొండ-506010

* ఎమ్. రవి

ఎస్ ఎస్ సి, 15 సం, పుస్తక పఠనం, ఉత్తరరచన, క్రికెట్, కలం స్నేహం అభిమానవిషయాలు. కేరాఫ్ ఎమ్.ఎస్ ఎన్. శర్మ బట్టేలంక, కత్తిమండ పోస్ట్, రాజోలు తాలూకా.

* ఎ. కుమార్

సి.ఏ 22 సం. సిమ్మింగ్, డ్రైవింగ్. స్టాంపులసేకరణ, రచన, పుస్తక పఠనం. పర్యటన, సినిమాలు చూడటం అంటే చాలా యిష్టం. 31 రంగారావు రోడ్డు, శంకరపురం, బెంగుళూరు-56004.

* జి యస్. లక్ష్మి

ఇంటర్. 20 సం రేడియో వినటం పాటలు పాడటం, సినిమాలు చూడటం, కలం స్నేహం సరదాలు. డాటరాఫ్ జి వి, రమణారావ్, రిజర్వ్ యిన్‌స్పెక్టర్, ఎ. ఆర్, కాకినాడ-3

* జె సాంబశివరావు

ఎల్ ఎం ఇ 23సం, కలంస్నేహం నవలాపఠనం క్యారమ్స్ ఆడటం, ఓల్డ్ ఆర్కిటెకచర్ పరిశీలించటం అభిమాన విషయాలు, ఇం నెం-58, సైట్‌బాశింకు కాలనీ, కర్నూలు.

* ఎస్. జగదీశ్వర ప్రసాద్

బి ఎస్సీ. 21 సం, పుస్తకపఠనం, క్రికెట్ ఆడటం, స్టాంపుల సేకరణ, కలం స్నేహం హాబీలు, 523, గురు త్యాగరాజ పార్కు, ఈస్టెండ్ రోడ్, బసవంగుడి, బెంగుళూరు-4

* కె రంగారెడ్డి

సి ఏ, (ఫైనల్) రచనలు, క్రికెట్, ఆడటం. కామెంటరీ వినడం సినిమాలు చూడటం, పత్రికా పఠనం, కలం స్నేహం అభిరుచులు రూం నెం-5-69, లాయడ్స్‌రోడ్, రాయపేట, మద్రాసు-14

* జి. సుబ్రహ్మణ్యం

బి టెక్ (ప్రథమ) వయసు 18, క్రికెట్ కామెంటరీ వినటం, స్నేహితులతో గడపటం, సినిమాలు చూడటం, కలం స్నేహం సరదాలు. కేరాఫ్ పార్వతీసదన్, 2-21-8, శ్రీనగర్ కాలనీ, కాకినాడ-3

* ఎమ్. సుధాకర్

బి యస్సీ (ప్రథమ) 17 సం, ఫొటోగ్రఫీ, కలం స్నేహం, ఆటలు, చిత్రకళ, స్విమ్మింగ్ అభిమాన విషయాలు. సన్నాఫ్ ఎమ్. సింహాచలం, ప్లాంట్ మేనేజర్, పి. పి. డి. డి సి, రామరాజనగర్. విజయవాడ-12

✻

---

డానికికాదు. మనం తిరిగెళ్ళాక తీరుబడిగా ఓ వంద వుత్తరాలు రాసుకో" అన్నాడు.

సునీల్ బాధపడ్డాడు. మనసులోనే కుళ్ళి కుళ్ళి ఏడ్చాడు.

* * *

రెండ్నెలు గడిచినా సునీల్ నించి ఉత్తరం రాకపోయేసరికి కళ్ళ నీళ్ళు పెట్టుకుంది శారద. ఆమె బాధని చూసి పోస్టుమాన్ ఓదార్చాడు.

"ఏడవకేడవకు శారదా,ఏడవకు. నువ్వేడిస్తే నా ఉత్తరాల కట్టలన్నీ తడిసిపోతాయి. నువ్వు భయపడకు ఏదో ఒకరోజు నేను నీకు తప్పకుండా ఉత్తరం తెచ్చిస్తాను" అంటూ ఆమెని ఓదార్చాడు. బుజ్జగించాడు. కన్నీళ్ళు తుడిచాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడం చూసి ఆమెభుజం పైన చెయ్యి వేశాడు. ప్రేమగా ఆభుజంపైన నిమిరాడు

కుక్కపిల్లని ముద్దొచ్చినపుడు టాప్ చేస్తే కలిగే ఆనందంలాంటి దప్పుడు శారదకి కలిగింది.

"పోస్టుమాన్ నువ్వు నిజంగా దేవుడివి సహారా ఎడారిలో చిక్కుకున్న అభాగినికి—చెరకురసంలాదొరికేవు. నిజంగా దేవుడున్నాడు పోస్టుమాన్, నా గుండెల్లోని ప్రేమ పొంగి పోతోంది, ఆ బరువుకి తట్టుకోలేక పోతున్నాను. నన్ను రక్షించు" అంటూ పసిపిల్లలా విలపించింది శారద.

* * *

నాలుగు నెలల తర్వాత టూర్‌నించి తిరిగొచ్చాడు సునీల్.

శారద రాసిన వుత్తరాలు గదిలో కట్టలు కట్టలుగా పడివున్నాయి.

వాటిని చూడగానే అతని ప్రేమ వెల్లువలా ప్రవహించింది.

ఒక్కో ఉత్తరమే తీసి గబగబ చదివాడు సునీల్. ఆఖరి కవరులో శుభలేఖ.

'ఏమిటిది?' ఆశ్చర్యంగా చూశాడు. శారద పెళ్ళి శుభలేఖ. ఆశుభలేఖతోపాటే ఓవుత్తరం.

సునీల్,

నీ వుత్తరాలకోసం నాలుగు నెలలగా ఎదురుచూశాను. నువ్వెందుకిలామారిపోయావో అర్థంకాక పిచ్చికుక్కలా ఏడ్చాను. నువ్వు ఏమైపోయావో అనుకున్నాను.

ప్రేమించే మనిషికోసం, అతను చాచే చేతులకోసం తపించిపోయేసమయంలో నువ్వు వేరే అమ్మాయితో పట్నంలో గ్రంథం సాగిస్తున్నావని మా పోస్ట్‌మాన్ చెప్పగావిని కుమిలిపోయాను. నువ్విలా వంచనచేసిన తరుణంలో నేను ఏడుస్తుంటే నన్నువూరడించి ప్రేమతో ఓ వ్యక్తి నన్ను దగ్గరకితీశాడు. అతని హృదయంలో నాకు చోటునిచ్చాడా మహానుభావుడు. ఆ మహానుభావుడు అందించిన చేయి నేను అందుకోలేకపోతే బహుశా ఆత్మహత్య చేసుకొనేదాన్నేమో.

ఇంతకీ ఆ వ్యక్తి ఎవరో తెలుసా? నాకు రోజూ నీ వుత్తరాలు అందించే పోస్ట్‌మాన్ కోటయ్య. ఇంకెప్పుడూ నా జీవితంలో ప్రవేశించి టిఫిన్లకోసం ప్రయత్నం చేయకు.

—శారద

సునీల్‌చేతిలోంచి ఉత్తరం జారిపోయింది.

పోస్ట్‌మాన్ కోటయ్య చేసిన మోసం సునీల్‌కి అర్థంఅయింది కానీ ఏంచేయగలడు. శారద పెళ్ళి కోటయ్యతో అయిపోయింది.

గాలికి శారద రాసిన ఉత్తరం ఎగురుతూ గుమ్మందాటిపోతుంటే సునీల్ అయోమయంగా ఓ పిచ్చివాడిలా చూస్తూ వుండిపోయాడు. ✻